## క్లుప్తంగా

### సర్టిఫికెట్ల అందజేత



ట్రైనింగ్ సర్టిఫికెట్లు అందుకుంటున్న లక్ష్మణ్, శ్రీధర్

**నేరేడుచర్ల :** ఇంపాక్ట్ క్లబ్ ద్వారా విశిష్ట సేవలు అందిస్తున్నట్లు ఇంపాక్ట్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మూర్తి తెలిపారు. సోమవారం నల్లగొండలోని ఇంపాక్ట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణలో నేరేడుచర్లకు చెందిన కొత్త లక్ష్మణ్, పాలిశెట్టి శ్రీధర్‌లకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హెడ్ బోర్డు సభ్యులు నూనె సుదర్శన్, రీజినల్ ప్రెసిడెంట్ కోట్ల సాయికిరణ్, నారీ సెల్ రీజినల్ డైరెక్టర్ వీరవెల్లి శ్రీలత, సరిత, శరత్‌చంద్ర, సంధ్యారాం, అంజిరెడ్డి, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

### నిత్యావసర సరుకుల పంపిణీ



సరుకులు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

**నేరేడుచర్ల :** మండలంలోని రోళ్లవారిగూడెంలో నిరుపేద ఒంటరి మహిళ ఎస్‌కె నన్నెబీకి నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు గున్‌రెడ్డి సైదిరెడ్డి సోమవారం నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు, కూరగాయలు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్, మచ్చ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ

**కోదాడరూరల్ :** పట్టణ పరిధిలోని తమ్మర జెడ్పీ ఉన్నత పాఠశాలలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి మనవడి జన్మదినం సందర్భంగా సోమవారం విద్యార్థులకు ఇంగ్లిష్ డిక్షనరీలను అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు దాతలు తమవంతుగా సహకరించాలన్నారు. ఈ కార్య క్రమంలో సంఘ నాయకులు సీతరామయ్య, శ్రీనివాసరావు, రాంబాబు, విద్యాసాగర్‌రావు, జగన్‌మోహన్‌రావు, రఘువరప్రసాద్, నరసయ్య ఉన్నారు.

### ప్రభుత్వ పాఠశాలకు టీవీ బహూకరణ

**నేరేడుచర్ల :** నేరేడుచర్ల మండలం దాచారం ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన కేశిరెడ్డి భిక్షంరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కేశిరెడ్డి మంగారెడ్డి సోమవారం స్మార్ట్ టీవీ బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సిరికొండ హరీష్, ఎస్‌కే సైదులు, ఉపాధ్యాయులు యడవల్లి సత్యనారాయణరెడ్డి, బుర్రి పుల్లయ్య యాదవ్‌తోపాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### షీటీం ఎస్‌ఐగా మల్లేష్ బాధ్యతల స్వీకరణ

**కోదాడరూరల్ :** కోదాడ సబ్‌డివిజన్ షీ టీమ్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐగా మల్లేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట వీఆర్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై కోదాడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, విద్యార్థులను వేధించే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్‌ఐ మల్లేష్

### వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**నడిగూడెం :** ప్రస్తుత వర్షాకాలంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శారద కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వేడి వేడి ఆహార పదార్థాలను తినాలన్నారు. వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు, పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్లెదవాఖానా వైద్యాధికారి డాక్టర్.హరినాథ్, వైద్య సిబ్బంది కేజీయ, విజయ కుమార్, సుజాత, రాధ పాల్గొన్నారు.

### విరిగిన మేక కాలుకు శస్త్ర చికిత్స

**కోదాడరూరల్ :** రోడ్డు ప్రమాదంలో విరిగిన మేక కాలుకు శస్త్రచికిత్స చేసి తిరిగి ఎముకను అతికించాడు కోదాడ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య. వివరాలలోకి వెళ్తే మునగాల మండలం బరఖాత్‌గూడెంకు చెందిన మాదాసు వెంకయ్య మేకకాలుపై కారు వెళ్లడంతో కాలి ఎముక విరిగింది. ఆ కాలికి పసర కట్టుకట్టించగా అది కుళ్లిపోయి కాలి ఎముక బయట పడింది. సోమవారం మేకపిల్లను కోదాడ పశువైద్యశాలకు తీసుకురాగ పరీక్షించిన డాక్టర్ పెంటయ్య కాలికి శస్త్రచికిత్స చేసి విరిగిన కాలి ఎముకను అతికించి మందులు రాసి తగు సూచనలు చేసి పంపించాడు.

# పాపన్న గౌడ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**భానుపురి (సూర్యాపేట) :** ప్రతి ఒక్కరూ సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన సర్వాయి పాపన్న జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సర్వాయి పాపన్న మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే కాకుండా ప్రజల్లో పోరాట పటిమపై దిశానిర్దేశం చేశారన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, బీసీ సంక్షేమాధికారి శ్రీనివాస్, షెడ్యూల్డ్ కులాల సంక్షేమాధికారి దయానంద రాణి, డీఆర్‌డీఓ వీవీ అప్పారావు, డీఈఓ అశోక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, సీపీఓ కిషన్, డీఎఫ్‌ఓ సతీష్, వివిధ సంఘాల నాయకులు రాంమూర్తి, చలమళ్ల నర్సింహ, రాములు, గోవింద్, వెంకన్న గౌడ్, బంటు కృష్ణ, తన్నీరు రాంప్రభు, కంచుకోట వెంకట్, సత్యనారాయణ పిళ్లై, శ్యామ్ పాల్గొన్నారు.

**నేరేడుచర్లలో..**

**నేరేడుచర్ల :** సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని సోమవారం నేరేడుచర్లలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి తహసీల్దార్ సురగి సైదులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కొప్పు లక్ష్మీనారాయణ, చామకూరి వీరయ్య గౌడ్, రాపోలు నవీన్, సుందరయ్య, కోటి, శంకర్, నాగేంద్రబాబు, నారాయణ, వెంకటేశ్వర్లు, భరత్ పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌లో..**

**హుజూర్‌నగర్ :** సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని హుజూర్‌నగర్‌లోని మల్లన్న నగర్, వెంకటేనగర్‌లలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జై గౌడ్ ఉద్యమ సంఘం నాయకులు కేశగాని నాగేశ్వరరావు, తండు ఉపేందర్, కారింగుల చుక్కయ్య, తండు రమేష్, తండు శ్రీనివాస్, సైదులు, నరసింహ, రాంబాబు, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, వివిధ సంఘాల నాయకులు

**వెల్లటూరులో..**

**మేళ్లచెరువు :** మండలంలోని వెల్లటూరులో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రౌతు అంతయ్య, కొండలు, ఆంజనేయులు, రామయ్య, కొండలు, వెంకటరామయ్య, వెంకటరెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**సర్వాయి పాపన్న చరిత్ర నేటి తరానికి ఆదర్శం**

**గరిడేపల్లి :** సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర నేటి తరానికి ఆదర్శమని గౌడ సంఘం నాయకులు బత్తిని ధర్మయ్యగౌడ్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు తుమ్మల సైదయ్యగౌడ్, గౌడ సంక్షేమ సంఘం నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మండవ నాగేశ్వరరావుగౌడ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని పొనుగోడు, కీతవారిగూడెం గ్రామాల్లో సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాల్లో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాల ధనుంజయ నాయుడు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అనంతుల కర్ణాకర్‌గౌడ్, చామకూరి అంజి, మహేష్, మల్లికంటి నర్సయ్య, మండవ సత్యం, బత్తిని వేణు, అనంతు గోపి, వెంకట్, రామకృష్ణ, నాగార్జున, సైదులు, శ్రీనివాస్, బక్కయ్య, లక్ష్మయ్య, వీరబాబు, నాగేశ్వరరావు, ధనమూర్తి, రాములు, జంగయ్య, నాగరాజు, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.



గరిడేపల్లి : పొనుగోడులో పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

**చిలుకూరులో..**

**చిలుకూరు:** మండల కేంద్రం చిలుకూరులో సోమవారం జై గౌడ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జైగౌడ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సురగాని లింగయ్య గౌడ్ మాట్లాడారు. అనంతం పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జై గౌడ సంఘం నాయకులు కొండా శేషయ్య గౌడ్, వెంకయ్య గౌడ్, సైదులు గౌడ్, గోపి గౌడ్, అంజయ్య గౌడ్, వెంకటి గౌడ్, వీరబాబు గౌడ్, శ్రీకాంత్ గౌడ్, ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



గరిడేపల్లి : కీతవారిగూడెంలో పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు



నేరేడుచర్లలో పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తహసీల్దార్



పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సురగాని లింగయ్య గౌడ్

# ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై సమీక్ష

**భానుపురి :** జిల్లాలో కొత్తగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. కలెక్టరేట్‌లో సోమవారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ జాబితా ప్రక్రియ, పోలింగ్ కేంద్రంలో 1200 ఓట్లు దాటితే కొత్తగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్ల ఏర్పాటుపై సమీక్షించారు. కొత్తగా 27 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటవుతున్నందున దీనికి సంబంధించి వివరాలపై చర్చించారు. సమావేశంలో చకిలం రాజేశ్వర్‌రావు, సవరాల సత్యనారాయణ, హబీద్, డేగల రమేష్, స్టాలిన్, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాసరాజు, డీటీ వేణు పాల్గొన్నారు.

**అవగాహన కల్పించాలి**

బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీల్లో బాలికల క్లబ్‌లు ఏర్పాటు చేసి వివిధ అంశాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా సోమవారం ఉపాధ్యాయుల హాజరు శాతం 78 శాతం మాత్రమే ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం అత్యధికంగా క్యాజువల్ లీవ్స్ ఉపయోగించిన వారి వివరాలు, అనాథరైజ్డ్ గైర్హాజరు, దీర్ఘకాలిక సెలవుపై ఉన్న ఉపాధ్యాయుల వివరాలు సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో డీఈఓ అశోక్, కోఆర్డినేటర్లు పూలమ్మ, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**అర్హత లేకుండా వైద్యం చేస్తే చర్యలు తప్పవు**

అర్హత లేకున్నా వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌ఓ చంద్రశేఖర్, డీపీఓ యాదగిరి, డీఆర్‌డీఓ అప్పారావు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు డాక్టర్ జయ మనోరి, చంద్రశేఖర్, కోటిరత్నం, ప్రోగ్రాం ఆఫీసర్లు,టుతదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకృష్ణుడి విగ్రహం ఊరేగింపు

**కోదాడరూలర్ :** మండల పరిధిలోని కాపుగల్లు కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని మూడు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం శ్రీకృష్ణుడి ప్రతిమను గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భవద్గీత విశేషాన్ని త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి సభ్యులు ప్రజలకు వివరించారు. నల్గొండ, ఖమ్మం, తొర్రూర్ ప్రాంతాల కమిటీ సభ్యులు ఈ ఊరేగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షులు పోటు వెంకటేశ్వర్లు, ముత్తవరపు శైలజ, వంగాల మహేష్, జాస్తి శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



స్వామివారి విగ్రహ ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

### గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

**నడిగూడెం :** నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శి నూనె నాగన్న, జిల్లా సహాయ కార్యదర్శి వంగవీటి లక్ష్మయ్య ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహా నాయకుడు గాంధీ అని, అలాంటి నాయకుడి విగ్రహాన్ని ధ్వంసం చేయడం తగదన్నారు. తక్షణమే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మేళ్లచెరువు:** పులిచింతల ప్రాజెక్టు ఎగువ, దిగువ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. సోమవారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు గేట్లు పూర్తిగా ఎత్తడంతో దిగువకు వరద తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకోవడంతో సోమవారం రాత్రి వరకు 4లక్షల నుంచి 4.50లక్షల క్యూసెక్కులు వరద రానున్నట్లు పేర్కొన్నారు. దీంతో ప్రాజెక్టు పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### దుండగులపై చర్యలు తీసుకోవాలి

**గరిడేపల్లి :** నాగర్‌కర్నూల్ జిల్లా వనపర్తి పట్టణంలో మహాత్మాగాంధీ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహాత్ముడి విగ్రహాన్ని ధ్వంసం చేయడం ప్రజాస్వామ్య విలువలకు వ్యతిరేకమన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

### వరద నీటి ప్రవాహం మళ్లింపు

**మోతె :** వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గేటు వద్ద నుంచి వరద నీరు ప్రవహిస్తుండడం వైద్యానికి అడ్డంకిగా అనే శీర్షికకు ఆదివారం సాక్షి దినపత్రిలో కథనం ప్రచురితం అయింది. ఆ కథానానికి స్పందించిన మండల అభివృద్ధి అధికారి ఆంజనేయులు, తహసీల్దార్ ఎం వెంకన్న ఆధ్వర్యంలో సోమవారం సిబ్బందితో వరద నీటి ప్రవాహాన్ని ఆస్పత్రి పక్క నుంచి ఆస్పత్రి వెనకాల ఉన్న ముత్యాలమ్మ చెరువులోకి మళ్లించారు.

# గొర్రెల మందలో జింక పిల్ల ప్రత్యక్షం

● ఫారెస్ట్ అధికారులకు అప్పగింత

**మఠంపల్లి:** కోదాడకు చెందిన గొర్రెల కాపరి చింత భాస్కర్‌కు చెందిన గొర్రెల మందలో సోమవారం జింక పిల్ల ప్రత్యక్షమైంది. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. చింత భాస్కర్ గత కొన్నిరోజులుగా మఠంపల్లి మండలం పెదవీడు ఫారెస్ట్ బీట్ పరిధిలోని సుల్తాన్‌పూర్ గుట్టల అటవీ ప్రాంతంలో గొర్రెలు మేపుకుంటున్నాడు. ఆదివారం రాత్రి అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఓ జింక జింక పిల్లకు జన్మనిచ్చి అక్కడే వదిలివేసి వెళ్లిపోయింది. దీంతో గొర్రెల కాపరి భాస్కర్ మందలో జింక పిల్లను చూసి మొదటగా గొర్రె పిల్లగా అనుమానించాడు. కొద్దిసేపటి తర్వాత అది జింక పిల్లగా నిర్ధారించుకొని స్థానికుల సూచన మేరకు జింక పిల్లను కోదాడ ఫారెస్ట్ ఆఫీస్‌కు తెచ్చి తమకు అప్పగించాడని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వెంకన్న తెలిపారు.



ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వెంకన్నకు జింక పిల్లను అప్పగిస్తున్న గొర్రెల కాపరి భాస్కర్

## సంక్షిప్త సమాచారం

**చింతలపాలెంలో వన భోజనాలు**

**మేళ్లచెరువు :** చింతలపాలెం మండలకేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్, సీపీఎం నాయకులు సోమవారం వనభోజనాలకు వెళ్లారు. తమ పంటపొలాల్లోకి వెళ్లి వనదేవతలకు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్, సీపీఎం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**మండపాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలి**

**హుజూర్‌నగర్ :** గ్రామాల్లో గణేష్ మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు పోలీసుల అనుమతి తీసుకోవాలని సీఐ చరమందరాజు తెలిపారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా డీజేలకు అనుమతులు లేవని అన్నారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు.

**శివాలయంలో ప్రత్యేక పూజలు**

**మేళ్లచెరువు :** మండల కేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతిపూజ, పుణ్యాహవచనం, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సహస్రనామార్చన, మహాలింగార్చన , పుష్పార్చన అనంతరం గోపూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ శంభిరెడ్డి, అర్చకులు విష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ, చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి పాల్గొన్నారు.

**ధర్నా విజయవంతం చేయాలి**

**నేరేడుచర్ల :** సెప్టెంబర్ 1వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు యడవల్లి సత్యనారాయణరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణరెడ్డి కోరారు. సోమవారం నేరేడుచర్లలో మహాధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కట్టా శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు, దీప్లానాయక్, కీసర ప్రసాద్, సత్యనారాయణ, శ్రీనివాస్, విజయ, వీరబాబు, జానకిరాములు, కోటి, రామ్మూర్తి పాల్గొన్నారు.

**ఘనంగా ముత్యాలమ్మ పండుగ**

**గరిడేపల్లి :** మండల కేంద్రంలో ముత్యాలమ్మ పండుగను గ్రామస్తులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ముత్యాలమ్మకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

# పనుల్లో అలసత్వం వహిస్తే సహించేదిలేదు

**కోదాడరూరల్ :** మెప్మా సిబ్బంది పనుల్లో అలసత్వం వహిస్తే సహించేదిలేదని మెప్మా పీడీ హనమంత్‌రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ కార్యాలయంలో మెప్మా సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వందరోజులు యాక్షన్ ప్లాన్‌లో భాగంగా సిబ్బంది, ఆర్పీల పనితీరుపై పర్యవేక్షించారు. నూతన సంఘాల ఏర్పాటు, వీధి వ్యాపారుల సంఘాల ఏర్పాటు, బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలు చెల్లించకుండా ఉన్న సంఘాలతో తిరిగి కట్టించి మెప్మాను అగ్రభాగాన నిలిపేందుకు కృషిచేయాలన్నారు. పనిచేయని ఆర్పీలను విధులనుంచి తొలగించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఓ వెంకన్న, శ్రీనిధి మేనేజర్ రామారావు, పి.రాణి, విజయరాణి, చంద్రిక, జ్యోతి తదితరులు ఉన్నారు.



పీడీకి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న సిబ్బంది

# వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం



ప్రతిష్ఠామహోత్సవంలో పాల్గొన్న చాకలి ఐలమ్మ మనుమడు , మనుమరాలు



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ, తహసీల్దార్

**మునగాల:** మండల కేంద్రంలోని చెరువుగట్టు శివాలయం ప్రాంగణంలో ఇటీవల నూతనంగా నిర్మించిన దేవాలయంలో సోమవారం మూడవ రోజున శ్రీసీతాలమ్మ, మడేలేశ్వర స్వామి, పోతురాజుల విగ్రహాల ప్రతిష్ఠామహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ గర్భగుడిలో గ్రామ పురోహితులు వారాణాసి బుచ్చిరామయ్య శాస్త్రి, వారణాసి కిశోర్ శాస్త్రిల ఆధ్వర్యంలో పలువురు పురోహితులు శ్రీసీతాలమ్మ, మడేలేశ్వర, పోతురాజుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. అలాగే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ మనుమడు చిట్యాల సంపత్, మనుమరాలు చిట్యాల శ్వేత దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహాల దాత కందకట్ల శ్రీనివాసరావు, దేవాలయ కమిటీ అధ్యక్షుడు తంగెళ్ల నాగేశ్వరరావు, దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**అన్నదానం**

**మునగాల :** మండల కేంద్రంలో నూతనంగా మడేలేశ్వర స్వామి ఆలయంలో విగ్రహప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా సోమవారం అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానాన్ని ఉత్తమ్, పద్మావతి యువసేన వ్యవస్థాపనక అధ్యక్షుడు తొగాటి వేలాద్రి –హైమావతి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, తహసీల్దార్ చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విగ్రహాల దాత కందకట్ల శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, దేవాలయ కమిటీ అధ్యక్షుడు తంగెళ్ల నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు ముక్కొళ్ల వెంకటేశ్వరరావు, దేవాయ కమిటీ సభ్యులు, రజకసంఘం సభ్యులు, పలువురు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# పెండింగ్ క్లెయిమ్ నిధులను విడుదల చేయాలి

**మునగాల :** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లకు సంబంధించిన నిధులను తక్షణమే విడుదల చేయాలని బిల్డింగ్ వర్కర్స్,కాంట్రాక్టర్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎలక సోమన్నగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రలోని అమర వీరుల స్మారకభవనం ఆవరణలో భవన నిర్మాణ కార్మికసంఘం సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో మండల ఐదో మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భవనాల బహుళ అంతస్తులు నిర్మిస్తున్న తాపీ మేస్త్రీలు, మట్టి పనివారు, రాడ్ బెండింగ్, కాంక్రీట్ వర్కర్స్, పెయింటర్స్ టైల్స్, మార్బుల్స్, ఎలక్ట్రీషియన్, హౌస్ వెల్డింగ్ మొదలగు వృత్తుల్లో పనిచేస్తున్న కార్మికుల పాత్ర అమోఘమైనదని, దేశాభివృద్ధిలో వీరు కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహాసభలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ క్లెయిమ్‌లను తక్షణమే పరిష్కరించాలని 55ఏళ్లు దాటిన కార్మికులకు రూ.9వేలు పెన్షన్ ఇవ్వాలని, పనిముట్లు కొనుగోలుకు ఆర్థికసాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మహాసభలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూర స్వరాజ్యం, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు షేక్ పాషా, షేక్ సైదా, కోలా అంజనేయులు, షేక్ జాన్‌పాషా, ఎస్.వీరబాబు పాల్గొన్నారు. మహాసభ అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా షేక్ దస్తగిరి, కార్యదర్శిగా నాగరాజు, కోశాధికారిగా ఎం.నాగేంద్రబాబుతో పాటు 25మంది సభ్యులతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా 9మందిని ఆఫీసు బేరర్లగా ఎన్నుకున్నారు.



మాట్లాడుతున్న ఎలక సోమన్న గౌడ్

# దాతల సహకారం అభినందనీయం



భవ్యశ్రీకి నగదు అందజేస్తున్న దాత సత్యనారాయణరావు, తదితరులు

**మోతె :** ప్రతిభ గల పేద విద్యార్థులకు దాతలు అందిస్తున్న ప్రోత్సాహకం అభినందనీయమని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కె. గోపాల్‌రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని జెడ్పీహెచ్‌స్ తుమ్మగూడెంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పదో తరగతిలో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని ఉబ్బపెల్లి భవ్యశ్రీకి అన్నారిగూడెం గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఉన్నం సత్యనారాయణరావు నగదు ప్రోత్సాహంగా రూ.10,116 అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ రామస్వామి, పి మోహన్‌రావు, రిటైర్డు జిల్లా ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మికాంతరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు ఎం సత్యనారాయణ, ప్రదీస్, హమ్మద్, సైదులు, అరుణ, పీడీ నాగేశ్వరరావు, జాను, రేణుక పాల్గొన్నారు.

# సీపీఎస్ ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

**మోతె :** సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించే ధర్నా పోస్టర్‌ను మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం తహసీల్దార్ ఎం. వెంకన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయు టీఎస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టారని, ఆహామీని ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర కార్యదర్శి లక్కపాక ప్రవీణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గోపగాని గిరి గౌడ్, మండల కార్యదర్శి రమేష్, విజయకుమారి, నవీన్, నాగయ్య,నాగిరెడ్డి, ప్రమోదు పాల్గొన్నారు.

**పీఆర్టీయూ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ**

**మునగాల:** తెలంగాష్ట పీఆర్టీయూ ఆధ్వర్యంలో సీపీఎస్ రద్దు కోసం సెప్టెంబర్ 1న చేపట్టబోయే మహాధర్నా పోస్టర్‌ను సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పప్పుల వీరబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం సీనియర్ నాయకులు సోమ తేజరామ్, మండల శాఖ అధ్యక్ష,కార్యదర్శులు వెంకటరెడ్డి, మేకల మధుబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి రవీందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు మేకల విద్యాభవాని, మండల అసోసియేట్ ప్రెసిడెంట్ బజ్జూరి శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



మోతెలో ధర్నా పోస్టర్ ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ వెంకన్న

### రైతులకు అండగా ఉంటాం

**మోతె :** వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నారిగూడెంలో పంటలు నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలించి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా భారీ వర్షాలకు నష్టపోయిన పంటలను వ్యవసాయ అధికారులతో సర్వే చేయించి తదుపరి నష్టపోయిన రైతుల వివరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకవెళ్తామన్నారు. ఎమ్మెల్యే సహకారంతోప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా కృషి చేస్తామన్నారు.

### తహసీల్దారు సరితకు సన్మానం

**నడిగూడెం :** జిల్లా స్థాయి ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న తహసీల్దార్ సరితను సోమవారం పలువురు కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెట్పీటీసీ కిన్నెర నాగయ్య, నాయకులు దేవబత్తిని రమేష్ ప్రసాద్, గడ్డం మల్లేష్, వల్లపురెడ్డి సురేందర్‌రెడ్డి, కాసాని వెంకన్న, నాగవరపు రాము, దున్నా నాగరాజు, వల్లెపు శ్రీనివాస్, భారీ వెంకన్న, బాణోతు సైదా నాయక్, పల్లపు తిరుమలేష్, గుంజ తిరుమలేష్, గుంజ మురళి, పల్లపు రాము, కిన్నెర సాయిబాబు, అభ్యుదయరైతులు మారిశెట్టి నర్సింహారావు, తాళ్లూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.